

ప్రజాస్వామ్యంలో మనకు ఉన్న ఏకైక ఆయుధం ఒక్క ఓటు మాత్రమే...

- డా. బి.ఆర్ అంబేద్కర్

# జనస్వరం

అక్షరమే ఆయుధం

www. Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.


సంపుటి : 01 | సంచిక : 33 | ఎడిటర్ : నరేష్ సాకే | వారసంచిక ( 07-03-2021 ) | పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


## ఎదిరించే వ్యక్తులు లేకపోతే, వైసీపీ దాష్టీకానికి అంతుండదు....



న్యూస్ ( జనస్వరం ) : మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వీడియో సందేశం ఇచ్చిన జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయం కోసం 2014లో జనసేన పార్టీ స్థాపించానని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తెలిపారు. వేలకోట్లు, కులబలం ఉంటే తప్ప రాజకీయాలు చేయలేని పరిస్థితుల్లో... స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ నిరతిని స్ఫూర్తిగా తీసుకొని పార్టీని పెట్టడం జరిగిందన్నారు. సైద్ధాంతిక బలంతో, డబ్బు ప్రమేయం లేని, కులమతాల ప్రస్తావన లేని రాజకీయం రావాలనే ఉన్నతమైన ఆశయాలతో రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. ఈ నెల 10వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికలపై వీడియో సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "నాలుగు విడతలుగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 27 శాతం ఓట్లను కైవసం చేసుకున్నాం. వందల సంఖ్యలో సర్పంచులు, అంతకుమించి ఉప సర్పంచ్ స్థానాలను గెలుచుకున్నాం. పోటీ చేసిన 85 శాతం పంచాయతీల్లో దాదాపు 65 శాతం పంచాయతీల్లో ద్వితీయ స్థానానికి రావడం మార్పుకు సంకేతం. ఈ మార్పును చూసి ఓర్వలేకే, భయపడి వైసీపీ నాయకులు దాడులకు పాల్పడు తున్నారు. జనసేన నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న దాడులను సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలో బాగా తెలిసిన వాళ్లం. రాజకీయాల్లో మార్పు రావాలని పార్టీ పెట్టారు... మీరు కోరుకునే మార్పు జరుగుతుందా? అని చాలా మంది అడిగారు... నేను కోరుకునే మార్పు పంచాయతీ ఎన్నికల్లో చాలా స్పష్టంగా కనిపించింది. 12 మున్సిపల్ కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీలకు ఈ నెల 10న ఎన్నికలు జరగనున్నాయి. పంచాయతీ ఎన్నికల్లో వైసీపీ నాయకులు ఎలాంటి దాష్టీకానికి పాల్పడ్డారో...దానికిపదింతలబీభత్సంమున్సిపల్ ఎన్నికల్లో సృష్టించారు. ప్రత్యర్థులను నామినేషన్లు దాఖలు చేయనివ్వలేదు. భయపెట్టారు, దాడులకు పాల్పడ్డారు. ( మిగతా 4 లో )

## జనసేన పార్టీకి ఓటు వేశారని ఫించన్ తొలగింపు, స్వంత డబ్బులతో వృద్ధులకి ఫించన్ అందించిన జనసేన నాయకులు



ధర్మవరం (జనస్వరం): గడిచిన పంచాయతీ ఎన్నికల్లో అనంతపురం జిల్లా, ధర్మవరం నియోజకవర్గం రేగాటి పల్లి పంచాయతి పరిధిలో జనసేన పార్టీకి ఓటు వేశారని సుమా రు 16 మందికి పింఛన్లను అధికారులు తొలగించారని జనసేన పార్టీ రాష్ట్ర పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ చిలకం మధుసూదన్ రెడ్డి భార్య ఛాయాదేవి, సోదరుడు వెంకట్‌రెడ్డి తదితరులు బుధవారం ఆర్ డి ఓ మధుసూదన్ గారికి పింఛన్ దారులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన సర్పంచ్ ఎన్నికల్లో రేగాటిపల్లి పరిధిలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు జనసేన పార్టీకి ఓటు వేయడంతో సహించుకోలేని అధికార పార్టీకి చెందిన నాయకులు అధికారుల అండతో అర్హులైన 16 మంది వృద్ధులకు. పింఛన్లను అందకుండా గత మూడు రోజులుగా తిప్పుతున్నారని, సంబంధిత అధికారులును వివరణ కోరగా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని. దీంతో గత్యంతరం లేక ఆర్‌డిఓ గారికి వినతి పత్రాన్ని అందజేశామన్నారు. దీనిపై స్పందించిన ఆర్డిఓ మాట్లాడుతూ సంబంధిత విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లామని "అర్హులకు ఖచ్చితంగా న్యాయం చేస్తామన్నారు. అనంతరం వృద్ధులకు జనసేన పార్టీ నాయకులు. చిలకం ఛాయాదేవి, చిలకం వెంకట్‌రెడ్డి, రాజారెడ్డి తదితరులు వారి సొంత నిధుల నుండి పింఛన్ కోల్పోయిన వృద్ధులకు, అంధులకు పింఛన్ మొత్తాన్ని తమ చేతుల మీదుగా అందజేశారు.

## గుండిమెడ గ్రామం అగ్ని ప్రమాదంలో 4 ఇల్లు దగ్ధం : జనసేన నాయకుల పరామర్శ, నిత్యావసర సరుకులు అందజేత



గుంటూరు ( జనస్వరం ) : మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి మండలం గుండిమెడ గ్రామం లోని 4 ఇల్లు అగ్ని ప్రమాదం జరిగింది. ఇది తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు గారి పిలుపుమేరకు తాడేపల్లి మండల అధ్యక్షులు దాసరి శివ నాగేంద్రం గారు. తాడేపల్లి మండల ఉపాధ్యక్షులు సామల నాగేశ్వరావు గారు మరియు గుండిమెడ జనసేన నాయకులు, కార్యకర్తలు తక్షణమే వెళ్ళి అగ్ని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి ఆ యొక్క కుటుంబాలకు జనసేన పార్టీ తరపున నిత్యావసర సరుకులు, బట్టలు ఇచ్చి జనసేన పార్టీ తరపున అధికారులతో మాట్లాడి తక్షణమే వాళ్ళకి ఇల్లు కట్టించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాసరి శివ నాగేంద్రం, నాగేశ్వరావు, రమేష్, వేణు, కృష్ణ, వంశీ, మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విరుద్ధంగా అధికార పార్టీ అభ్యర్థులు నామినేషన్లు, నామినేషన్లను తొలగించాలని కోరిన యుగంధర్ పొన్న



చిత్తూరు ( జనస్వరం ) : గంగాధర నెల్లూరు నియోజకవర్గం, కార్వేటి నగరం మండలం, ఆర్ కె వి బి పేట గ్రామ పంచాయితీ ఎన్నికల్లో 1వ వార్డు అభ్యర్థిగా జయచంద్రా రెడ్డి నామినేషన్ దాఖలు చేసాడు. అయితే ఇతనికి ముగ్గురు శిరీష, నవ్య, కార్తీక్ అనే పిల్లలు ఉన్నారని జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జి యుగంధర్ పొన్న తెలిపారు. పూర్తి ఆధారాలు ఉన్నాయని, ఇలాంటి వారిని వెంటనే వార్డు మెంబరుగా తొలగించి, రాజ్యాంగపు విలువలను కాపాడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ని కోరారు. చట్టమంటే గౌరవం లేదని, నిబంధనలను పాటించని ఎంతటి వారైనా శిక్షించాలని ఈ సందర్భంగా తెలియజేసారు. అధికారం మాదే ప్రభుత్వం కూడా మాదే, షరతులు వర్తించవు అన్న చందంగా పరిపాలన ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్లో చట్టం పట్ల గౌరవం పెంచాలని, అయితే ప్రజల్లో అసహనం పెరిగిందని తెలిపారు. కాబట్టి జయ చంద్ర రెడ్డిని వార్డ్ మెంబెర్ గా తొలగించాలని తెలిపారు.

## జనసేన నాయకుడు, కాపు సంక్షేమ సేన గల్ఫ్ కన్వీనర్ కంచన శ్రీకాంత్ గారి ఆధ్వర్యంలో రూ. 35000 వితరణ



న్యూస్ ( జనస్వరం ) : కమలాపురం నియోజకవర్గం చెన్నూరు మండలంలోని కాపు సామాజికవర్గానికి చెందిన బి. అద్దంకి విశ్వనాథ్ అనే వ్యక్తికి గల్ఫ్ కాపు సంక్షేమ సేన తరుపున 35,000/- ఆర్థిక సహాయం చేశారు. విశ్వనాథ్ మరియు వారి కుటుంబ సభ్యులలోని వారి అమ్మ వారి అక్క అంతుపట్టని వ్యాధితో బాధపడుతున్నారు అనే విషయం తెలుసుకున్న గల్ఫ్ కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు కాంచన శ్రీకాంత్ గారు వారి బృందం సహకారంతో 35 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమం కడప జిల్లా జనసేన పార్టీ నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, తిరుపతి కాపు సంక్షేమ సేన గౌరవ అధ్యక్షులు రిటైర్డ్ ఎస్పై కృష్ణయ్య, అధ్యక్షులు ఆనంద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దడియాల మధు గార్ల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత విలువలు ఉన్నత ఆశయాల కోసం కాపుల ఐక్యతే లక్ష్యంగా పెద్దలు శ్రీ హరి రామ జోగయ్య గారు స్థాపించినటువంటి కాపు సంక్షేమ సేన గల్ఫ్ దేశాల అధ్యక్షుడిగా కంచన శ్రీకాంత్ గారు రాయలసీమలోనే మొట్టమొదటి కార్యక్రమంగా అద్దంకి విశ్వనాథ్ కుటుంబానికి అండగా నిలబడి 35 వేల రూపాయలు ఆర్థిక సహాయం వైద్య ఖర్చులకు అందజేయడం చాలా సంతోషం అని అన్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని వారికి ఉన్న వ్యాధి ఏమిటో కనుక్కొని ఆ వ్యాధి నయం అయ్యే విధంగా వైద్య సేవలు కూడా అందజేస్తామని తెలిపారు.

# అన్నపూర్ణ భారతం

## సంపాదకీయం



ప్రపంచ దేశాల్లోనే అగ్రస్థాయి బియ్యం ఎగుమతిదారుగా థాయ్‌లాండ్ దేశానికి 30 ఏళ్లుగా ఉన్న పేరును భారతదేశం 2012లోనే చెరిపేసి, ఆ స్థానాన్ని భారతదేశం ఆక్రమించింది. ఆ తరవాత ఏడాది నుంచి రెండు, మూడు స్థానాలను వియత్నాం, థాయ్‌లాండ్ దేశాలు తరచూ పంచుకుంటూ వస్తున్నాయి. ఇక్కడ ఆశ్చర్యకరంగా 2020-21 సీజన్ కు సంబంధించి భారత్ నుంచి 70,000 టన్నుల నూకల దిగుమతికి వియత్నాం ఒప్పందం కుదుర్చుకొంది. అసలు 2016-17 నుంచే వియత్నాం నాసిరకం బియ్యాన్ని భారతదేశం నుంచి కొనుగోలు చేసి పశువుల దాణాకు, బీరు తయారీకీ ఉపయోగిస్తోంది. ఈ ఏడాది వియత్నాం నుంచి మరిన్ని ఆర్డర్లు వచ్చే అవకాశం ఉంది.

ప్రపంచంలోనే అత్యధికంగా బియ్యం దిగుమతి చేసుకునే చైనా దాదాపు మూడు దశాబ్దాల తరవాత మొదటిసారి 2020 సంవత్సరానికి గాను భారతదేశం నుండి బియ్యాన్ని కొనుగోలు చేసింది. ఇది 2021లో కూడా కొనుగోళ్లు కొనసాగించనుంది. చైనాకు లక్ష టన్నుల నూకల ఎగుమతికి ఒప్పందాలు కుదిరాయి. చైనా సాధారణంగా భారతీయ బియ్యం నాణ్యతకు ఎప్పుడు వంకలు పెడుతూ పాకిస్థాన్, థాయ్‌లాండ్, వియత్నాం, మయన్మార్‌ల నుంచి దిగుమతి చేసుకొంటూ ఉండేది. కానీ కరోనా కాలంలో ఈ ఏడాది చైనాలో బియ్యానికి బాగా కొరత ఏర్పడటంతో మన బియ్యాన్ని కొనక తప్పనీ పరిస్థితి ఏర్పడింది. దీనికితోడు పోయిన ఏడాది జులైలో యాంగ్జే నదికి తీవ్రస్థాయి వరదలు రావడంతో చైనాలో కోటీ 30 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి ఒక అంచనా. దానికితోడు దరిమిలా మిడతల దండు దాడి వచ్చిపడింది. మరోవైపు చైనాలో ఆహార వృథా కూడా రోజురోజుకీ ఎక్కువవుతూ వస్తోంది. ఇది చాలదన్నట్లు 3.7 కోట్ల ఎకరాల వ్యవసాయ భూములు పారిశ్రామికీకరణ, పట్టణీకరణ సతరించుకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో చైనా ఆహార భద్రత కోసం భారతదేశం నుంచి బియ్యాన్ని కొనక తప్పడం లేదు.

### వాతావరణ పరిస్థితి మరియు కరోనా ఆంక్షలు :

ఇతర దేశాల్లో వాతావరణ పరిస్థితులతో పోలిస్తే, భారతదేశంలో పంట సాగుకు సరిపడ విస్తారమైన వర్షాలు కురిసి వరి పంట విరగపండినందువల్ల, గత ఏడాది నవంబరు నాటికే 70 లక్షల టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేయగలిగింది. పొరుగునే ఉన్న బంగ్లాదేశ్‌లో అకాల వర్షాలు, వరదల వల్ల వరి పంట దెబ్బతిని బియ్యం ధరలు పెరిగిపోవడంతో భారత్ లక్షన్నర టన్నుల బియ్యం ఎగుమతి చేసి అక్కడి ధరల స్థిరీకరణకు తోడ్పడింది. ఇది భారతదేశం - బంగ్లాదేశ్ ప్రభుత్వాల మధ్య ఒప్పందం ప్రకారం జరిగిన ఎగుమతి. భారత్, సింగపూర్‌ల నుంచి మరో రెండున్నర లక్షల టన్నుల బియ్యం కొనాలని నిర్ణయించిన బంగ్లాదేశ్ ప్రభుత్వం, బియ్యం దిగుమతులపై సుంకాన్ని 62.5 శాతం నుంచి 25 శాతానికి తగ్గించింది. దీంతో బంగ్లాదేశ్ కు ఎగుమతులు పెంచడానికి భారతీయ సరఫరాదారులు సిద్ధమవుతున్నారు. 2020-21 సీజను ముగిసేసరికి భారత్ నుంచి మొత్తం బియ్యం ఎగుమతులు కోటి టన్నులకు చేరతాయని, అఖిల భారత బియ్యం ఎగుమతిదారుల సంఘం (ఐరియా) అధ్యక్షుడు బి.కృష్ణారావు గారి ప్రకారం ఒక అంచనా. ఈ కోటి టన్నులూ ఎగుమతి కూడా సాధారణ బియ్యమే తప్ప బాస్మతి రకం కాదు. సీజను ముగిసేనాటికి బాస్మతి, సాధారణ బియ్యం ఎగుమతులు కలిసి మొత్తంకోటి 40 లక్షల టన్నులకు చేరవచ్చనీ ప్రాథమిక అంచనా. ఇతర దేశాలైన థాయ్‌లాండ్, వియత్నాంలకన్నా 10 శాతం తక్కువ ధరకే బాస్మతియేతర బియ్యాన్ని భారతదేశం సరఫరా చేస్తున్నందు వల్ల మన బియ్యానికి ఇతర దేశాల్లో(బంగ్లాదేశ్ లాంటి) గిరాకీ పెరిగిందని కృష్ణారావు గారు వెల్లడించారు.

థాయ్ కరెన్సీ విలువ పెరగడంతో ఆ దేశంలో బియ్యం ఖర్చుతో కూడుకున్నది. అది చాలదన్నట్లు తీవ్ర అనావృష్టి వల్ల పోయిన ఏడాది థాయ్ వరి పంట దెబ్బతిన్నది. దానితో గత ఏడాది 75 లక్షల టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేసిన థాయ్‌లాండ్ ఈ ఏడాది 50 లక్షల టన్నులతో సరిపెట్టుకోవలసి వచ్చింది. కరోనా ఆంక్షల సమయంలో థాయ్‌లాండ్, వియత్నాం బియ్యం ఎగుమతులను నిలిపేయగా, భారతదేశం మాత్రం ఎగుమతులు కొనసాగించి నికరమైన సరఫరాదారుగా పేరుతెచ్చుకొంది. ఇది మరిన్ని ఎగుమతికి సంబంధిన ఆర్డర్లు రావడానికి దోహదపడింది.

ఈసారి థాయ్‌లాండ్ లాంటి దేశం మలేసియా, ఇండొనేసియాలూ నుంచి కాకుండా భారత్ నుంచి బియ్యం కొంటుంది. ఇలా తూర్పు ఆసియాతో పాటు గల్ఫ్, ఆఫ్రికా దేశాలకూ బియ్యం అందించడం ద్వారా భారత్ కరోన కాలంలో ప్రపంచ ఆహార భద్రతకు భరోసాదారుగా నిలిచింది. ఒక సర్వే ప్రకారం ప్రపంచ బియ్యం అవసరాలలో 32 శాతాన్ని ఒక్క భారతదేశమే తీరుస్తోంది. కరోనా సంక్షోభ కాలంలో ఆదాయాలు తగ్గి, సరఫరాకు సంబంధించి అనేక మార్గాలు మూతపడటం వలన ఆఫ్రికా దేశాల్లో ఆకలి కేకలు పెరిగాయి. ఈ దేశాల్లోని జనాభా అవసరాలను తీర్చే స్థాయిలో ఆహారోత్పత్తి అధికమవడం లేదు. భారతదేశం సరసమైన ధరలకు బియ్యం ఎగుమతి చేసి ఆఫ్రికాను ఆదుకొంటోంది. ప్రస్తుతం కంటైనర్ల కొరత లేకపోతే భారతదేశం మరింతగా బియ్యాన్ని ఎగుమతి చేసి ఉండేది అని ఒక అభిప్రాయం. కంటైనర్లు దొరక్కపోవడంతో భారత రేవుల్లో రవాణా నౌకలు బియ్యం లోడు చేసుకోవడానికి ఇంచుమించు నాలుగు వారాలపాటు వేచి ఉండాల్సిన పరిస్థితి.

### ప్రపంచ దేశాలను మరోసారి అన్నపూర్ణగా ఆదుకుంటున్న భారతదేశం :

ప్రస్తుతం భారత దేశంలో ఆహార ధాన్యాలు అపార నిల్వలు ఉన్నాయి. బియ్యం, గోధుమ బఫర్ నిల్వలు ఉండాల్సిన దానికన్నా మూడురెట్లు ఎక్కువ ఉన్నాయి. కొన్నిచోట్ల ఎలుకలు తినివేయడం వలన, మరికొన్ని చోట్ల మనుషులు దొంగిలించడం ద్వారా లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ప్రభుత్వ గోదాముల నుంచి తరిగిపోతున్నాయి. ప్రస్తుత సమయంలో ఆహార ధాన్యాల ఎగుమతిని ఎక్కువ చేసి... వాటి యొక్క వృథాను, చోరీని అరికట్టి తద్వారా అమూల్యమైన విదేశీ ద్రవ్యాన్ని ఆర్జించవచ్చు.

మాజీ ప్రధాని వాజ్‌పేయీ గారి హయాములో 80 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ఎగుమతి చేసిన భారత్, ఈ ఏడాది 1.4 కోట్ల టన్నుల బియ్యంతోపాటు 18 లక్షల టన్నుల గోధుమలనూ ఎగుమతి చేయనుందని అమెరికా వ్యవసాయ శాఖ గణాంకాల ప్రకారం ఒక అంచనా. లాభదాయక మార్గాల్లో ఆహార ధాన్యాలను ఎగుమతి చేసి వాటి కొండను కరిగించకపోతే వృథా ఎక్కువవుతుంది. నీటిని అధిక శాతం తీసుకునే వరి, గోధుమల నుంచి రైతులను అధిక ధరలను ఇచ్చే, ప్రపంచ మార్కెట్లలో డిమాండ్ ఉన్న పండ్లు, కూరగాయల సాగు వైపు క్రమంగా మళ్లించడం ద్వారా ప్రస్తుతం ఉన్న బఫర్ నిల్వలను మనకి సరిపడ స్థాయికి తీసుకురావొచ్చు. ఆహార ధాన్యాల ఎగుమతులు, అమ్మకాల ద్వారా 1,50,000 కోట్ల రూపాయలు ఆర్జించవచ్చు, అలాగే రవాణా ఖర్చుల్లో రూ.20,000 కోట్లు ఆదా చేయవచ్చు. ఇలా వచ్చిన నిధులను ఇతర వ్యవసాయ సరకుల ధరల స్థిరీకరణ నిధిగా వినియోగిస్తే, పంటలు పండించే రైతులతో పాటు వినియోగదారులు కూడా లాభం చేకూరుతుంది.

### ప్రపంచ దేశాల తీరు :

గత ఏడాది ఆసియాలోని అత్యధికంగా బియ్యం ఎగుమతి దేశాల్లో అనేక కారణాల వల్ల ఉత్పత్తి తగ్గిపోవడమే కాదు, కరోనా వల్ల నౌకా రవాణా దెబ్బతిని ఎగుమతులకు విఘాతం ఏర్పడింది. కరోనా ఆంక్షల సమయంలో తమ జనాభా అవసరాల కోసం థాయ్‌లాండ్, వియత్నాం బియ్యం నిల్వలను పెంచుకోవడం వల్ల కూడా ఎగుమతులు తగ్గాయి. గత ఏడాది వియత్నాం 2,70,000 టన్నుల బియ్యాన్ని నిల్వ చేసుకోనున్నట్లు ప్రకటించింది. ఇతర దేశాలూ ఇదే విధంగా ఆలోచిస్తున్నందు వల్ల 2020-21లో ప్రపంచంలో బియ్యం నిల్వలు 17.82 కోట్ల టన్నులకు చేరనున్నాయని అమెరికా వ్యవసాయ శాఖ అంచనా. ఇతర దేశాలు బియ్యం నిల్వల సమీకరణ కోసం, భారతదేశం నుంచి బియ్యం దిగుమతి చేసుకోవడం ఎక్కువైంది.

గత ఎన్నో ఏళ్లుగా భారతదేశం ప్రపంచ దేశాలకు అన్నపూర్ణ దేశంగా పేరు గాంచింది అంటే అతిశయోక్తి కాదు. అన్ని దేశాలకు ఆహార పదార్థాలను రవాణా చేస్తూ మంచి పేరుని గడించింది. పురాణాల్లో కూడా భారతదేశానికి ప్రత్యేక స్థానం ఉంది. చరిత్ర పుటల్లో కూడా భారతదేశం అన్నపూర్ణ దేశంగా పేరుగాంచింది. అలాంటి పేరును మనం భావితరాలకు అందించాలంటే మనం మన దేశ వ్యవసాయాన్ని కాపాడుకోవాలి.

Written By
కొన్నిపాటి రవి



గమనిక : మీకు కావాల్సిన న్యూస్ మీద క్లిక్ చేస్తే ఆ న్యూస్ కి సంబంధించిన తదితర వెబ్సైట్ లో న్యూస్ చదవగలరు.

## ఏకగ్రీవాల కోసం ఎన్నెన్నో అక్రమాలు : జనసేన నాయకులు చిలకం మధుసూధన్ రెడ్డి



ధర్మవరం ( జనస్వరం ) : ఏకగ్రీవాల కోసం అధికారపార్టీ నాయకులు ఎన్నో అక్రమాలకు పాల్పడుతున్నారని జనసేన పార్టీ నాయకులు, ధర్మవరం జనసేన నాయకులు చిలకం మధుసూధనరెడ్డి వాపోయారు. తన నివాసంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నిక జరగకుండా ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యేందుకు అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, నామినేషన్లు, ఉపసంహరించకోకపోతే ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలు రద్దు అవుతాయని బెదరించడం. పాటు పోలీసు కేసులతో హింసకు గురిచేయడం, అభ్యర్థుల కుటుంబ సభ్యులను భయాందోళనలకు గురిచేయడం పాటు ప్రత్యర్థుల ఆచూకీ లేకుండా గల్లంతు చేయడంలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమ పార్టీ అభ్యర్థులైన 30వ వార్డు అభ్యర్థి వెంకటమ్మ ఆచూకీలేకుండా చేశారని, గత కొన్ని రోజులుగా ఆమె కనపడకుండా పోయారని వాపోయారు. 28వ వార్డు అభ్యర్థి పార్వతమ్మను నామినేషన్ వేసిన వెంటనే బలవంతంగా వైసిపి కండువా కప్పారని, అయితే వారు అందుకు అంగీకరించకపోవడంతో ఇప్పుడు ఆమె కుటుంబ సభ్యులపై పోలీసు కేసులు నమోదు చేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచారని ఆరోపించారు. తమపార్టీ మరో అభ్యర్థి చిన్నా ఇంటి వద్దకు అధికారపార్టీ అభ్యర్థి వెళ్ళి నామినేషన్ ఉపసంహరణ పత్రంలో సంతకం చేయాలని దౌర్జన్యం చేయడం సమంజనమా అంటూ ఆయన ప్రశ్నించారు. ఒక రోజులోపల కనిపించకుండాపోయిన వారి ఆచూకీ తేలకపోతే జిల్లా ఎస్పీతో పాటు తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేసి తమ పార్టీ అభ్యర్థులను కాపాడుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్య దేశంలో నామినేషన్లు అయిన తరువాత ఎన్నికలు జరగాల్సి ఉందని, అయితే అందుకు విరుద్ధంగా అధికారపార్టీ నాయకులు అప్రజాస్వామికంగా ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులను దౌర్జన్యాలతో ఆందోళనలకు గురిచేసి హింసిస్తూ, నామినేషన్ల ఉపసంహరణకు వత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1993-1994లో ధర్మవరంలో జరిగిన అరాచకాలను తిరిగి ఇప్పుడు సృష్టిస్తున్నారన్నారు. నాడు బాంబులతో శబ్దాలు వినిపించేవని, నేడు నిశ్శబ్దంగా అంతర్గతంగా ప్రత్యర్థుల కుటుంబాలను ఇబ్బందుల పాలుచేస్తూ బలవంతంగా నామినేషన్ల ఉపసంహరణకు వత్తిడి తెస్తున్నారని ఆయన అవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామిక దేశంలో ఎన్నికల్లో పోటీ చేసి గెలవ వచ్చుని, అయితే ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులను బెదరించి నామినేషన్లను ఉపసంహరించుకునేలా అకృత్యాలు చేయడం సబబు కాదన్నారు. సాయం చేసిన నేత కుటుంబానికి సున్నం పెట్టిన చరిత్ర కలిగిన నేత మాటలు వినవద్దని ఆయన వైసిపి నాయకులు, కార్యకర్తలకు హితవుపలికారు. కాలం ఒకేలా ఉండదని మీ నేత మిమ్ములను కూడా కాలానికి వదిలేసి వెళ్లిపోతారని, అప్పుడు మిమ్ములను ఇబ్బందులు చుట్టుముడతాయన్న విషయం గ్రహించాలని ఆయన హెచ్చరించారు. తా ము చేతులు ముడుకోలేదని, ప్రజాస్వామికంగా పోరాడాలని భావించామే కానీ చేతులకు గాజులు తొడుక్కోలేదని ఆయన సున్నితంగా హెచ్చరికలు జారీ చేశారు. ప్రశాంతంగా ఉన్న ధర్మవరంలో అశాంతి రేపాలని చూస్తే తగిన ఫలితం అనుభవిస్తారన్నారు. గతంలో ధర్మవరంలో దౌర్జన్యాలు చేసిన వారి చరిత్రలు ఏమయ్యాయో గ్రహించాలని ఆయన గుర్తుచేశారు. ధర్మవరం మున్సిపల్ చైర్మన్ ఎంపికలో నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతా మని, ధర్మవరం కోటలో జనసేన జండాను ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు అడ్డగిరి శ్యాంతో పాటు నాయకులు పాల్గొన్నారు.

## నిస్వార్థ ప్రజాసేవకులు జనసైనికులు : ఎమ్మిగనూర్ ఇంచార్జ్ రేఖగౌడ్



కర్నూలు ( జనస్వరం ) : కరోనాను లెక్క చేయకుండా విపత్కర సమయంలో నిస్వార్థంగా పేద ప్రజలకోసం తమవంతు సేవా అందించడంలో ధైర్యంగా ప్రజలలోకెళ్లి సేవా చేసే అవకాశం కల్పించుకున్న నిజమైన ప్రజాసేవకులు జనసైనికులని వారిని మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఆదరించాలని జనసేనపార్టీ రాష్ట్ర మహిళ సాధికారిక ఛైర్మెన్, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ కోరారు. సోమవారం రోజు ఎమ్మిగనూరు జనసేనపార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ బరిలో నిలిచిన వార్డు అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేఖగౌడ్ మాట్లాడుతూ ప్రజలు అధికారం ఇచ్చేది అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తారని ప్రభుత్వాలకు పట్టంకడితే అదే ప్రజలను ఎన్నికల్లో సంక్షేమ ఫలాలు రావాలంటే ఓటు వేయాలని శాసించేలా భయాలు కల్పించడం భావ్యం కాదన్నారు, ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని ప్రజా వ్యతిరేకత తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో కరోనా లాంటి విపత్కర సమయాల్లో పేదవాడి ఆకలిని ప్రత్యక్షంగా చూసింది జనసైనికులేనని వారికి అండగా నిలిచింది జనసైనికులు మాత్రమే అని గుర్తుచేశారు. అరకొర అభివృద్ధిని చూపి ప్రజలను ఏవిధంగా ఓటు అడుగుతారని ప్రశ్నించారు, స్వతహాగా ప్రజలకోసం స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు చేసే జనసైనికులను గెలిపిస్తే అవినీతికి తావు లేకుండా అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో జనసేనకు ఆశాజనకంగా ఫలితాలు వచ్చాయని అవే ఫలితాలు మున్సిపాలిటీల్లో అందించి యువతరాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నియోజకవర్గ మీడియా ఇంచార్జి గానిగ బాషా, మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్, నాయకులు రాజశేఖర్, షబ్బీర్, ఖాసీం, మరియు వార్డు అభ్యర్థులు పాల్గొన్నారు.

## శేషుకుమారి గారి సమక్షంలో జనసేన పార్టీలో చేరిన చిత్రాడ వైసీపీ నాయకులు



పిఠాపురం ( జనస్వరం ) : చిత్రాడ గ్రామంలో అధికార పార్టీ వైసిపి నుండి గాది వెంకటేష్ యూత్. జనసేన పార్టీలోకి జాయిన్ అవ్వడం జరిగింది. సిగటాపు నారాయణరావు, బస్వా కృష్ణ, దేశిరెడ్డి సతీష్, తేలు దొరబాబు, గారి ఆధ్వర్యంలో పిఠాపురం జనసేన ఇంచార్జ్ శ్రీమతి మాకినీడి శేషుకుమారి గారు వీరందరికీ జనసేన కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది. ఆమె మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ప్రతి ఒక్కరూ నిస్వార్థంగా జనసేన పార్టీ కోసం పని చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ జీరో బడ్జెట్ పాలిటిక్స్ కే మొగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమం లో పిఠాపురం ZPTC అభ్యర్థి ఊటా నానిబాబు గారు చిత్రాడ జనసేన 6వ వార్డ్ శిగటాపు విజయ రామలక్ష్మి, జ్యోతుల అర్జునరావు గారు,తోలేటి శిరీష, గారు,బావిశెట్టి శివ నందేశ్వరరావు గారు, తేటకాయల శ్రీనివాసరావు గారు(గొల్లప్రోలు ZPTC అభ్యర్థి), బొల్లిశెట్టి వెంకట లక్ష్మి, జ్యోతుల శ్రీనివాస్ గారు, నిమ్మన దుర్గ, సంద్యాల జాన్, నాగం శివ, బస్వా గోపి, కేశరపు పవన్ కుమార్, కోటపల్లి రాజు, కోటపల్లి గోపి, నెమ్మ దుర్గబాబు, బ్యాసా బుజ్జి, మరియు చిత్రాడ జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## జనసేన పోటీ చేసే డివిజన్లలో రిగ్గింగ్ జరిగే అవకాశం : చర్యలు చేపట్టాలని ఎస్పీకి వినతి అందించిన జనసేన నాయకులు



కృష్ణా ( జనస్వరం ) : త్వరలో జరుగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తున్న డివిజన్లలో రిగ్గింగ్ జరిగే అవకాశం ఉటుందని, శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశాలు ఉన్నందున అదనపు పోలీసు సిబ్బంది నియమించాలని మచిలీపట్నం జనసేనపార్టీ నాయకులు మంగళవారం కృష్ణాజిల్లా ఎస్పి రవీంద్రనాథ్ బాబుకు వినతిపత్రం అందజేశారు. కార్పొరేషన్ ఎన్నికల్లో 1, 2, 5, 8, 32, 34, 37 డివిజన్లలో గతంలో జరిగిన ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, పోలింగ్ ముగిసే సమయానికి గంట రెండుగంటల ముందు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలు జరిగాయని, ఈసారి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ఇంచార్జ్ బండి రామకృష్ణ, అధికార ప్రతినిధి లంకిశెట్టి బాలాజీ, జనసేన నాయకులు పేర్ని రవికుమార్, చక్రి తదితరులు జిల్లా ఎస్పీని కోరారు. దీనిపై ఎస్పీ మాట్లాడుతూ రిగ్గింగ్, దొంగ ఓట్లు వేసేందుకు అవకాశాలు ఉండవని, కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా అదనపు పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశామని, ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరిగినా, చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## విజయనగరంలో జోరందుకున్న జనసేన ప్రచారం



విజయనగరం ( జనస్వరం ) : కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో విజయనగరంలో 42 వ డివిజన్ లో జనసేన పార్టీ బలపర్చిన కార్పొరేటర్ అభ్యర్థిని, త్యాడ కనక మహాలక్ష్మి కామాక్షినగర్ లో ఇంటిఇంటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆదరణ బాగుందని, ప్రజలందరూ మార్పును కోరుకుంటున్నారని, ఇప్పుడు ఎన్నికలు ఉన్నాయని ప్రజల్లోకి రాలేదని జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ ప్రజల్లోనే ఉన్నామని, ఖచ్చితంగా ప్రజల ఆదరణ మాకు ఉంటుందని అన్నారు. నాయకులు త్యాడ రామకృష్ణరావు(బాలు) మాట్లాడుతూ ప్రచారంలో ప్రజలందరూ ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారని, సమయానికి పెన్షన్లు రావట్లేదని, ఇళ్ళు నిర్మాణం చేసుకుందామంటే ఇసుక దొరకట్లేదని, కాలువల నిర్మాణం, రోడ్లు సగం సగం పనులతో ప్రజలకు అవస్థలపాలు చేస్తున్నారని అన్నారు. జనసేన పార్టీని గెలిపించుకుందాం అని ప్రజలకు తెలియజేస్తున్నారు.

## ఎదిరించే వ్యక్తులు లేకపోతే వైసీపీ దాష్టీకానికి అంతుండదు

వీళ్ల ధాటికి కాకలు తీరిన రాజకీయ పార్టీలు సైతం నిలబడలేక పోయాయి జనసేన అభ్యర్థులను బెదిరించినా ఎదురొడ్డి ఎన్నికల బరిలో నిలబడ్డారు. వైసీపీ దాష్టీకాలకు ఎదురొడ్డి, యుద్ధం చేయగల రక్తం జనసైనికులది. ఆ యువ రక్తమే ఈ రోజు మున్సిపల్ ఎన్నికల బరిలో ఎన్ని బెదిరింపులు, ఒత్తిళ్లు ఎదురైనా నిలబడ్డారు. అధికారంలోకి వస్తే మద్యపానాన్ని నిషేధిస్తామని చెప్పిన వైసీపీ ప్రభుత్వం... ఇవాళ ప్రభుత్వం ద్వారా మద్యాన్ని అమ్ముకునే పరిస్థితికి దిగజారింది.

మున్సిపల్ ఎన్నికల్లో ప్రత్యర్థులు నిలబడితే బెదిరింపులు... కిడ్నాప్ లు. ఎదురు తిరిగితే దాడులు... రక్తపాతం. వైసీపీని ఇలానే వదిలేస్తే వీళ్ళు ఇంకా పేట్రేగిపోతారు. ఎదిరించే వ్యక్తులు లేకపోతే వీళ్ల దాష్టీకానికి అంతు లేకుండా పోతుంది. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో నడిచే భారతీయ జనతా పార్టీతో కలిసి జనసేన పార్టీ సంయుక్తంగా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తుంది. విభజన అనంతరం దిశానిర్దేశం లేకుండా పోయిన రాష్ట్రానికి మార్పు రావాలనే సంకల్పంతో ఈ కలయిక జరిగింది. రాష్ట్రంలో వైసీపీ దాష్టీకానికి ఎదురొడ్డి నిలిచిపోరాడుతున్నాం. ప్రత్యామ్నాయ రాజకీయాలకోసంవచ్చాం.జనసేన,బీజేపీపార్టీల ఆలోచన విధానంతో ప్రభుత్వాన్ని అతి త్వరలో స్థాపిస్తాం. సత్తెనపల్లి నియోజకవర్గం దుమ్మాలపాడు గ్రామంలో వైసీపీ అభ్యర్థి డబ్బుల పంపిణీని అడ్డుకున్నాడని జనసేన కార్యకర్తపై దాడి చేసి తీవ్రంగా గాయ పరిచారు. పాలకొల్లు నియోజకవర్గం ఏనుగువాని లంక గ్రామంలో విజయ్ భాస్కర్ అనే జనసైనికుడిపై స్థానిక వైసీపీ నాయకుడు ఇంటికెళ్లి విచక్షణారహితంగా కొట్టినా గానీ మేము నిలబడే ఉన్నాం. కారణం మార్పు రావాలనే బలమైన సంకల్పం. సమాజంలో మార్పు రావాలని కంకణం కట్టుకున్న యువ సమూహం జనసేన పార్టీ వెపు చాలా బలంగా ఉంది. అమలాపురంలో 80 ఏళ్ల బామ్మగారు..శ్రీమతి ముత్యాల మణికుమారి గారు జనసేన పార్టీకి అండగా నిలబడ్డారు. వైసీపీ దౌర్జన్యాలకు ఎదురొడ్డి నిలబడే సమూహం కావాలి. అందుకే జనసేనపార్టీ తరపున నావంతు కృషి నేను చేస్తున్నానని ఆవిడ చెప్పారు. బామ్మగారికి మనస్ఫూర్తిగా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నరసరావుపేట నియోజక వర్గం పమిడిపాడు గ్రామంలో జనసేన పార్టీ తరపున ముస్లిం మైనార్టీ మహిళ శ్రీమతి గౌసియా బేగం గారు సర్పంచ్ గా గెలుపొందారు. గెలుపును ఓర్వలేక స్థానిక వైసీపీ నాయకులు అధికారులపై ఒత్తిళ్లు తెచ్చి 150 మంది వృద్ధుల పెన్షన్లు రాకుండా ఆపేశారు. వైసీపీ నాయకులకు ఎదురొడ్డి ఎవరూ పోరాటం చేసినా వాళ్లకు పెన్షన్లు, సంక్షేమ పథకాలు ఆపేసే పరిస్థితి. వైసీపీ నాయకులు గుర్తించుకోవాల్సింది మీకు మద్దతు తెలిపింది కేవలం 40 శాతం మంది ప్రజలే. ఇంకా 60 శాతం మంది ప్రజలు వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్నారు. మనందరం ఉమ్మడిగా ట్యాక్సులు కడితే మనందరి సంపాధనను తీసుకెళ్లి వైసీపీ నాయకులు వాళ్ల ఓటు బ్యాంకుగా భావించే కొంతమందికే ఇచ్చే పరిస్థితి. మన పెన్షన్లు ఆపడానికి వీళ్ళెవరు? వాళ్ల జేబుల్లో డబ్బులో, మైనింగ్ వ్యాపారాల్లో వచ్చిన డబ్బులో, కాంట్రాక్టుల్లో మిగిలిన డబ్బులో మనకు ఇవ్వడం లేదు. మనందరం ఉమ్మడిగా కట్టిన ట్యాక్సుల నుంచి వచ్చిన డబ్బుతో ఇస్తున్నారు. ఓట్లు వేయకపోతే సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని బెదిరిస్తున్నారు. కేంద్ర నుంచి వచ్చే పథకాలను నిలిపివేయడానికి వీళ్లెవరు? దీనిని ప్రతి ఒక్కరు బలంగా ఎదుర్కోకపోతే యాచించే పరిస్థితి వస్తుంది. యాచించే పరిస్థితి నుంచి శాసించే పరిస్థితికి రాకపోతే వైసీపీ దాష్టీకానికి అంతుండదు. ఎంతసేపూ బానిసలు మాదిరే బతకాల్సిన పరిస్థితి వస్తుంది. పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్ళు తప్ప. మనం ట్యాక్సులు కట్టిన డబ్బును చొక్కా పట్టుకొని అడిగే హక్కు మనకుంది. ప్రతి ఒక్కరు ప్రజాస్వామ్యబద్ధంగా తిరగబడాలి. ఓటు అనే ఆయుధంతోబుద్ధిచెప్పాలిఓటుఅనేబోటుతోతీరం దాటిన వైసీపీ నాయకులు... మళ్లీ ఓట్ల కోసం మీ దగ్గరకు వస్తున్నారు. దయచేసి ఓటును వైసీపీ నాయకులకు వేయకండి. వాళ్లు ఇచ్చే నోట్లకు ఆశపడి ఓట్లు వేస్తే మనల్ని యాచించే స్థాయికి తీసుకెళ్తారు. ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ఉంది. మీరు బెదిరిస్తే బెదిరిపోయే వాళ్లం కాదు. మీ దాష్టీకాలు ఆపకపోతే మిమ్మల్ని ఎలా ఎదుర్కోవాలో బాగా తెలిసిన వాళ్లం. మా జనసైనికులను కానీ, ఆడపడుచులను కానీ, మా నాయకులను గానీ బెదిరిస్తే చూస్తూ ఊరుకోం. కుటిల రాజకీయాలు చేసిన వాళ్లు మట్టిలో కలిసిపోవడం ఈ ప్రపంచం కళ్లారా చూసింది. హిట్లర్ లాంటి ఎందరో ఉన్మాదులు మట్టికరుచుకుపోయారు మీరెంత? మీ బతుకులెంత? గ్రామాల్లో దాష్టికాన్ని ఆపకపోతే మటుకు ప్రజలే మిమ్మల్ని తన్ని తరిమేసే రోజులు వస్తాయి గుర్తుపెట్టుకోండి. అలాగే అధికార యంత్రాగానికి కూడా నా విన్నపం. మీరు బలంగా ప్రజల పక్షాన నిలబడకపోతే మీరు కూడా తప్పు చేసిన వాళ్లవుతారు మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ వంటి మహానుభావుల ఫోటోలకు పాలాభిషేకాలు చేస్తే సరిపోదు. ప్రజల పక్షాన నిష్పక్షపాతంగా నిలబడాలి. అది మీ నైతిక బాధ్యత. వైసీపీకి వ్యతిరేకంగా ఓటు వేస్తే సంక్షేమ పథకాలు తీసేస్తామని అన్ని గ్రామాల్లో బెదిరిస్తున్నారు. ముఖ్యంగా రెవెన్యూ అధికారులకు నా విన్నపం. మీరు చదువుకున్న వ్యక్తులు.భారత రాజ్యాంగాన్ని కాపాడతామని ప్రమాణం చేసిన వ్యక్తులు. మీరు కూడా ప్రభుత్వాల ఒత్తిళ్లకు లొంగిపోతే రోడ్లపై విప్లవాలువస్తాయి.మీపరిధిలో ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయంజరిగేలాచూడాల్సినబాధ్యతమీపైఉంది. ఈ రోజు రేషన్ పంపిణీలో జరుగుతున్న అవినీతి రాష్ట్ర ప్రజలందరికి తెలుసు. ఖాళీ సమయంలో రేషన్ డిపోలకు వెళ్లి తెచ్చుకునే ఆడపడుచులను రోడ్ల మీద పడేశారు. రేషన్ పంపిణీ వ్యవస్థను అస్తవ్యస్తం చేశారు. వైసీపీ దాష్టీకానికి, అవినీతికి, గూండాయిజానికి ఎదురొడ్డి నిలబడేది జనసేన, బీజేపీ పార్టీలు. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన, బీజేపీ కూటమికి మద్దతు ఇవ్వండి. మేము మీకు అండగా ఉంటామని" అన్నారు.

## ఇంటికే రేషన్ అందించాలి : ఎమ్మిగనూరు జనసేనపార్టీ నాయకులు



కర్నూలు ( జనస్వరం ) : రేషన్ ఇంటింటికి అందిస్తామన్న ప్రభుత్వ వాగ్దానాన్ని సక్రమంగా అమలు చేయాలని జనసేనపార్టీ నియోజకవర్గ మీడియా ఇంచార్జి గానిగ బాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రమైన గోనెగండ్లలో ఆదివారం రోజు ఫిబ్రవరి నెల చివరిరోజు కావడంతో గత నెల రేషన్ సరుకులు వచ్చేనెల మార్చిలో రెండు నెలలకు సంబంధించిన రేషన్ ఇవ్వరని రోజు వారి కూలి పనులు విడిచి రేషన్ షాపుల ముందు బారులు తీరారని తెలిపారు. ఇంటింటికి రేషన్ అందిస్తామని ప్రారంభించిన పథకం తీవ్ర గందరగోళానికి దారి తీయడంతో రేషన్ పంపిణీ సక్రమంగా జరగలేదని అన్నారు. ఇంటింటికి రేషన్ కాకుండా రోడ్లపై వాహనాలు ఉంచి నడిరోడ్డుపై నిలబెట్టి రేషన్ అందించే పద్ధతి ఏర్పడిందని పనులు మానుకొని రేషన్ కోసం రోజులు తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఫిబ్రవరి నెలలో రేషన్ అందని వారిని గుర్తించి రెండు నెలలకు ఇవ్వాల్సిన రేషన్ మార్చి నెలలో పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం బియ్యపు సంచుల వందల కోట్లు ఖర్చు చేసిందని, అలాగే రేషన్ ఇంటింటి సరఫరా కోసం వేల కోట్లు ఖర్చు చేసి ఇపుడు ఆ కార్యక్రమం ఎటు కాకుండా అస్తవ్యస్తంగా అయిందని అన్నారు. ప్రభుత్వం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం బాధకారమన్నారు

## ఇరగవరం గ్రామం స్మశాన వాటిక అభివృద్ధి కోసం తణుకు ఇంచార్జ్ శ్రీ విడివాడ రామచంద్రరావు గారు రూ. 1, 11, 111/- సాయం



తణుకు ( జనస్వరం ) : ఇరగవరం గ్రామంలో స్మశాన వాటిక అభివృద్ధి పనులు నిమిత్తం తణుకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ విడివాడ రామచంద్రరావు గారు తనవంతు సాయంగా 1,11,111 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో తణుకు మండల పార్టీ ప్రెసిడెంట్ చిక్కాల వేణు మరియు నాయకులు బెజవాడ సూరి, పంతం నానాజీ మరియు ఇరగవరం గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బుడంపాడు గ్రామంలో జనసేన పార్టీలోకి చేరికలు



గుంటూరు ( జనస్వరం ) : బుడంపాడు గ్రామంలో యసి కాలనీ యువకులు జనసేన పార్టీలోకి చేరారు. జనసేన జిల్లా పార్టీ నాయకులు బోనబోయిన శ్రీనివాసరావు యాదవ్ కళ్యాణం శ్రీనివాసరావు 16వ డివిజన్ అభ్యర్థి శ్రీమతి దాసరి లక్ష్మీదుర్గల సమక్షంలో పార్టీలో చేరినారు. జనసేన నాయకులు మాట్లాడుతూ యోజక వర్గంలో పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో.. క్షేత్ర స్థాయిలో ప్రజాసమస్యలపై పోరాడుతున్నామని అన్నారు. ప్రజల్లో ప్రభుత్వ వైఫల్యాలపై అవగాహన కలిగించి చైతన్య పరుస్తున్నామని అందుకే యువత జనసేన పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ తీరుపై ప్రజల్లో రోజు రోజుకు వ్యతిరేకత పెరుగుతోందని.. ఇప్పటి వరకు జరిగిన పంచాయితీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే అందుకు నిదర్శనం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేగల ఉదయ్ చంద్రరావు, ఉప్పు వెంకట రత్తయ్య, చింతా రేణుకారాజు, దాసరి వాసు, శివాలశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుడు బోనుపల్లి మణీంద్ర గారి జన్మదిన వేడుక సందర్భంగా అన్నదాన కార్యక్రమం



న్యూస్ ( జనస్వరం ) : కువైట్ లో అనునిత్యం జనసేనపార్టీ కోసం కష్టపడుతున్న జనసైనికుడు శ్రీ బోనుపల్లి మణీంద్ర గారి జన్మదిన వేడుకలను హైదరాబాదులోని మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో నా జన్మదిన వేడుకలను అనాధ ఆశ్రమంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను, శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ జనసైనికులు తమ జన్మదిన కార్యక్రమాలను మా ఆశ్రమంలో జరుపుకోవడం ఆనందంగా ఉంది అని అన్నారు. మరిన్ని కార్యక్రమాలతో సేవా స్ఫూర్తితో ముందుకెళ్లాలని కోరారు.ఈ సంతోషకరమైన వేడుకలు నలుగురికి పంచాలనే సంకల్పంతో అమ్మ నాన్న పవన్ కళ్యాణ్ మాదేవుడు జనసేన గల్ఫ్ కార్మిక సేవా సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు సురేష్ మరియు సభ్యులు ఆశ్రమ వాసులందరికీ విశేష అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



గమనిక : మీకు కావాల్సిన న్యూస్ మీద క్లిక్ చేస్తే ఆ న్యూస్ కి సంబంధించిన తదితర వెబ్సైట్ లో న్యూస్ చదవగలరు.

## జనసేన ప్రెస్ నోట్స్

### అవివీతిపై పోరుకు మావసిక దారుధఢ్యంతో పాటు శారీరక దారుఢ్యం అవసరం

గురు పరంపరతో అభ్యసించే యుద్ధ విద్యలు మన దేశానికి చాలా అవసరమని, దేశీయ యుద్ధ విద్యలైన కుస్తీ, కర్రసాము వంటివాటిని ప్రోత్సహించాలని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అభిప్రాయపడ్డారు. అవినీతిపై పోరాటం చేయాలంటే మానసిక దారుఢ్యంతో పాటు శారీరక దారుఢ్యం చాలా అవసరమన్నారు. మానసికంగా, శారీరకంగా బలంగా లేకపోతే రాడీలు, అవినీతిపరులు రాజ్యమేలుతారని హెచ్చరించారు. ఆదివారం ఉదయం హైదరాబాద్ లో ఉత్తరప్రదేశ్, హర్యానా, మహారాష్ట్ర నుంచి వచ్చిన 16 మంది మల్లయోధుల బృందాన్ని సత్కరించారు.



ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... “ప్రాచీన యుద్ధ విద్యలకు మన దేశం పేరెన్నికగన్నది. అయితే కొన్ని దశాబ్దాలుగా ఆదరణకు నోచుకోక అంతరించిపోయే దుస్థితి నెలకొంది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర హర్యానా వంటి రాష్ట్రాల్లో ఇప్పటికీ యుద్ధ విద్య సంస్కృతి బతికే ఉంది. చిన్నప్పుడు చీరాలలో ఉన్నప్పుడు మా నాన్నగారు కుస్తీ పోటీలకు తీసుకెళ్లేవారు. స్థానికంగా ఉండే పహిల్వాన్ శ్రీ అప్పారావు గారి లాంటి యోధుల యుద్ధ విద్యలను దగ్గరుండి చూసేవాడిని. నేర్చుకోవాలనే తపన ఉండేది కానీ శరీరం సహకరించేది కాదు. శ్రీ కోడి రామ్మూర్తి నాయుడు గారిలా దేహ దారుఢ్యం సంపాదించాలనే కోరిక ఉండేది కానీ తీరలేదు. కొన్నేళ్ల తర్వాత మార్షల్ ఆర్ట్స్ లోకి వెళ్లి కొంత సాధన అయితే చేశాను. కిక్ బాక్సింగ్, కరాటే, ఇండోనేషియా మార్షల్ ఆర్ట్స్ లో నైపుణ్యం పొందాను.

బలమైన మస్తిష్కంతో పాటు బలమైన శరీరం ఉండటం చాలా అవసరం. శారీరక దారుఢ్యం ఉంటే ఎలాంటి సమస్యలనైనా ఎదుర్కోవడానికి ధైర్యం ఉంటుంది. సగటు భారతీయుడు, ముఖ్యంగా తెలుగువారు గురు పరంపరతో అభ్యసించే యుద్ధ విద్యలను ప్రోత్సహించాలి. జనసేన ప్రభుత్వం వస్తే ప్రాచీన యుద్ధ విద్యలను ప్రోత్సహిస్తాం. జనసేన నాయకులు, జనసైనికులను యుద్ధ విద్యలను ప్రోత్సహించమని కోరుతున్నాను. మీ పిల్లలను కూడా యుద్ధ విద్యలను అభ్యసించడానికి పంపించండి. సమాజం ధైర్యంగా ఉండాలి. మనం ధైర్యంగా లేకపోతే రాడీలు, అవినీతిపరులు రాజ్యాలు ఏలుతారు. మానసిక దారుఢ్యంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకుంటే అవినీతిపై పోరాటం చేయడానికి శక్తి వస్తుంది. ఒక పద్ధతి, క్రమశిక్షణ అలవడుతుంది. నా సినిమా కోసం (దర్శకుడు క్రిష్ దర్శకత్వంలో, ఎ.ఎమ్. రత్నం నిర్మిస్తున్న చిత్రం) ఉత్తర ప్రదేశ్, హర్యానా, మహారాష్ట్ర నుంచి వచ్చిన వీళ్లందరికి కృతజ్ఞతలు. మీరు అందించిన స్ఫూర్తితో భవిష్యత్తులో ప్రతి గ్రామం నుంచి మల్లయోధులు రావాలి. భారతదేశంలో బలమైన సమాజం పునర్నిర్మాణానికి మన తెలుగు వారు కూడా కృషి చేయాలని కోరుకుంటున్నాను. మల్లయోధులకు సన్మానం ఉత్తరప్రదేశ్, హర్యానా, మహారాష్ట్ర నుంచి వచ్చిన 16 మంది మల్లయోధుల బృందాన్ని శ్రీ పవన్ కళ్యాణ్ గారు సత్కరించారు. ప్రతి ఒక్కరిని పేరు పేరునా ఆత్మీయంగా పలకరించి శాలువా కప్పి, వెండి హనుమంతుడి విగ్రహాన్ని బహూకరించారు. తెలుగు మల్లయోధుడు శ్రీ కోడి రామ్మూర్తి నాయుడు గారి గొప్పతనాన్ని వారికి వివరించారు. శ్రీకాకుళం జిల్లా మారుమూల పల్లెలో పుట్టిన ఆయన ప్రపంచ ప్రఖ్యాత యోధుడుగా ఎలా ఎదిగారు, దేశవిదేశాల్లో సాహసకృత్యాలు చేసే స్థాయికి ఎలా చేరుకున్నారో వారికి తెలియజేశారు. చివరగా మల్లయోధుల బృందానికి గదను బహుమతిగా అందించారు.

### ప్రభుత్వాన్ని మహిళలు తిరస్కరించడం వల్లే ఈబీసీ కార్డుతో హడావిడి

ప్రభుత్వాన్ని క్షేత్ర స్థాయిలో మహిళలు తిరస్కరించారని అర్థమవడం వల్లే హడావిడిగా ఈబీసీ కోటాలో మహిళలకు రూ. 15 వేలు ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో మధ్యతరగతి మహిళలు ప్రభుత్వాన్ని ఆదరించలేదన్నారు. మున్సిపల్, పరిషత్ ఎన్నికల్లో కూడా ఎలా ఓటేస్తారోనని భయపడి ప్రజల్ని మరోసారి ప్రలోభపెట్టేందుకే ఈ కార్యక్రమం పెట్టారని ఆరోపించారు. బుధవారం అమలాపురంలో అమలాపురం, పి.గన్నవరం నియోజకవర్గాల నుంచి పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన, పోటీ చేసిన అభ్యర్థుల అభినందన సభ జరిగింది. రెండు నియోజకవర్గాల సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సత్కరించారు.

అనంతరం శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ.. “ఈబీసీలకు తాయిలాలు ప్రకటించిన శ్రీ జగన్మోహన్ రెడ్డి.. కేంద్రం ప్రకటించిన రిజర్వేషన్ల విషయంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు. కాపు కార్పోరేషన్ ద్వారా విద్యార్థులకు ఇచ్చే విదేశీ విద్య పథకాన్ని నిలిపివేశారు. ఈ పథకం కింద రుణాలు తీసుకుని విదేశాలకు వెళ్లిన విద్యార్థులను ప్రభుత్వం విస్మరించింది. ప్రభుత్వ పాలనలో వెనకబడిన వర్గాలు వెనకబడే ఉన్నాయి. ఉదయమే రావాల్సిన కార్యక్రమానికి ఆలస్యంగా రావడానికి కారణం ఉంది. శ్రీ పవన్ కల్యాణ్ గారి సూచన మేరకు రెల్లి కులస్తుల కాలనీకి వెళ్లి వారి జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా అని చూసి రావడానికి వెళ్లడం జరిగింది. ఇప్పటికీ వారి జీవితాల్లో ఎలాంటి మార్పు లేదు. అక్కడ చూస్తే పంచాయతీ ఎన్నికల్లో విజయాల గురించి ఓ వైపు పత్రికా ప్రకటనలు, సంబరాలు చూస్తున్నాం. 151 మంది ఎమ్మెల్యేలు ఉన్న మీరు నిజంగా ప్రజల ఆమోదంతో అద్భుతంగా గెలిస్తే ప్రజల మధ్య సంబరాలు చేసుకోవాలి.. ముఖ్యమంత్రి గారి ఇంటి వద్ద టెంట్లు వేసుకుని కాదు. రేషన్ దుకాణాలు ఎత్తేసి ఆటోలు పెట్టి సరుకు తోలడం వల్ల ఎవరికి ఉపయోగం కలుగుతోంది. గతంలో 100 మీటర్ల దూరంలో దుకాణం ఉంటే ఇష్టం వచ్చినప్పుడు వెళ్లి తెచ్చుకునే వారు. ఇప్పుడు వీధుల్లోకి వచ్చే వాహనాల్లో కాసేపటికే ఛార్జింగ్ అయిపోతోంది. మాట్లాడితే సరుకు కూడా అయిపోతోంది. ఇక ఎందుకు వాహనాలు పెట్టారు. ముఖ్యమంత్రి గారి ఫోటో పెట్టుకుని ప్రచారం చేసుకోవడానికా? వైసీపీ ప్రభుత్వం పబ్లిసిటీ గురించి చేసిన ఆలోచన ప్రజా సంక్షేమం గురించి ఆలోచించడం లేదు.

ఏడాదిన్నర కాలంలో రూ.లక్ష 80 వేల కోట్ల రూపాయల అప్పు చేశారు. ఆ నిధులు ఏం చేశారో తెలియదు. కనీసం ఒక్క రోడ్డు వేసింది లేదు. మారుమూల ప్రాంతాలకు రహదారులు ఉంటే రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయడానికి నలుగురు వ్యాపారులు వచ్చే వారు. ఈ రోడ్ల మీద వ్యాపారులు వచ్చే సంగతి పక్కనపెడితే కనీసం రైతులు పండించిన పంటను బయటకు ఎలా తీసుకువెళ్ల గలుగుతారు. ఇప్పుడే ఇంత అప్పులు చేస్తే వచ్చే రెండేళ్లలో రాష్ట్రం పరిస్థితి ఏంటి? ఇప్పటికే ఉద్యోగులకు జీతాలు 11వ తేదీన ఇస్తున్నారు. రాబోయే నెలలో ఎప్పుడు ఇస్తారో తెలియదు. వైసీపీ పాలనలో బలహీన వర్గాలకు చెందిన ప్రజలు బలహీనంగానే ఉన్నారు. పేదలు పేదలుగానే ఉన్నారు. వారి సంక్షేమం కోసం మార్పు కోసం చేయాల్సిన కార్యక్రమాలు ఒక్కటీ చేయలేదు. జనసేన పార్టీ గురించి ఒక్క వార్డు మెంబర్ అయినా గెలవలేరు అంటూ వాఖ్యలు చేశారు. పంచాయితీ ఎన్నికల్లో చేసిన ప్రదర్శనతో ఇదే ఉత్సాహంతో ముందుకు వెళ్తే అలా మాట్లాడిన వారికి బుద్ధి చెప్పే రోజులు వస్తాయి. ప్రజలు మన నాయకత్వాన్ని కోరుకోవాలి. మనం చేస్తున్న కార్యక్రమాలు చూసి ముందుకు రావాలి. పంచాయితీ ఎన్నికల్లో కనీవినీ ఎరుగని రీతిలో విజయం సాధించిన ప్రతి అభ్యర్థినీ అభినందిస్తున్నాను. ఎన్నికల సందర్భంలో మీరంతా గుర్తించాల్సిన మరో అంశం ఉంది. రాజకీయ శక్తిగా పార్టీ ఎదగాలనుకున్నప్పుడు మన ఎదుగుదలపై ఇతర పార్టీలు దృష్టి సారిస్తాయి. అభ్యర్థులు, నాయకులు నుంచి ఓటరు పైన దృష్టి సారించే పరిస్థితులు ఉంటాయి. ముఖ్యమంత్రి మూర్ఖంగా అన్ని గ్రామాల్లో ఏకగ్రీవాలు చేయాలని, లొంగిపొమ్మని పిలుపునిస్తే, శ్రీ పవన్ కల్యాణ్ గారి ఆదేశాల మేరకు జనసైనికులు అభ్యర్థుల్ని నిలబెట్టి అద్భుతమైన విజయాలు సాధించగలిగారు.

పంచాయతీ ఎన్నికల సమయంలో ఇళ్లపైన దాడులు చేసే పరిస్థితి ఎదురైనా యువత నిలబడ్డారు. ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా ఈ ప్రక్రియ గురించి యువతకు అనుభవం, అవగాహన రావాలన్న ఉద్దేశంతోనే శ్రీ పవన్ కల్యాణ్ గారు పిలుపునిచ్చారు. మీరంతా భవిష్యత్తులో మన పార్టీ అభ్యర్థుల కోసం పోరాటం చేసే విధంగా తయారవుతారు. ఎంత మంది గెలిచారు, పోటీ చేశారు అనేది కాదు.. మాట మేరకు బరిలో నిలిచారు పోరాడారు. అదే మన విజయంగా భావించుకోవాలి. పార్టీ బలోపేతం కోసం పది మందికి సిద్ధాంతాలు వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి. రాబోయే రోజుల్లో జనసేన పార్టీని ఒక శక్తిగా మార్చాలని కోరుకుంటున్నాను. పార్టీని బలోపేతం చేయడం కోసం అవసరం అయితే అమలాపురం నియోజకవర్గంలో ప్రతి మండలంలో స్వయంగా పర్యటించడానికి సిద్ధంగా ఉన్నాను. శ్రీ పవన్ కల్యాణ్ గారు అండగా ఉంటారు. మన జనసైనికులు కరోనానే లెక్క చేయలేదు... శ్రీ జగన్ రెడ్డిని లెక్క చేస్తారా?పంచాయతీ ఎన్నికలు అయిపోయాయి. మున్సిపల్ పరిషత్ ఎన్నికలు ఉన్నాయి. ఏడాది క్రితం విడుదల చేసిన నోటిఫికేషన్ లో పొరపాట్లు ఉన్నాయి. గత నోటిఫికేషన్ సమయంలో అధికారారాన్ని ఉపయోగించుకుని వైసీపీ నాయకులు మన అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేశారు. దీనిపై గౌరవ హైకోర్టులో కేసు వేశాం. రెండు రోజులుగా వాదనలు సాగుతున్నాయి. ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల కోసం అంతా సిద్ధంగా ఉండండి. రాజకీయ పార్టీగా ఇక్కడి నుంచే బలమైన పునాది వేసుకోవాలి.

కోనసీమ విషయానికి వస్తే ఒక్క మాట ఖచ్చితంగా చెప్పాలి. కోనసీమ గడ్డ జనసేన పార్టీ అడ్డా. శ్రీ పవన్ కల్యాణ్ గారి నాయకత్వాన్ని బలపర్చేందుకుమీరుఏవిధంగాకష్టపడ్డారోమాకు తెలుసు. గత ఎన్నికల్లోనే ఆ మార్పు కనబడింది. రాజకీయ వ్యవస్థలు ఉద్దేశపూర్వకంగా చేసిన దుష్ప్రచారం వల్ల మన పార్టీ నాయకుల్ని, అభ్యర్థుల్ని గెలిపించుకోలేని పరిస్థితి. గెలిచిన ఏకైక ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో తెలియదు. కాంట్రాక్టుల కోసమో, డీలర్ షిప్పుల కోసమో ఇంకెందుకు మారారో తెలియదు. జేబులు నింపుకునే పార్టీలోకి పోయారు. చందాలు వేసుకుని గెలిపించుకున్న జనసైనికుల కష్టాన్ని అవమానించారు. చివరికి ప్రజాస్వామ్యంలో ప్రజలే బుద్ధి చెప్పారు. జనసేన పార్టీ అంటే ఒక నమ్మకం. ఒక ధైర్యం. అందువల్లే జనసేన పార్టీ తరఫున గెలిచిన అభ్యర్థులు ఇక్కడ వేదిక మీదకు ఎక్కి ధైర్యంగా చెప్పుకోగలుగుతున్నారు. కోనసీమ ప్రాంతం నుంచి నాలుగు నియోజకవర్గాల్లో మంచి అభ్యర్థులనే నిలబెట్టాం. ( మిగతా వెబ్సైట్ లో చూడండి.)

## జనసైనిక్ పంచ్

**శ్రీనివాస్ కుసుమపూడి ( అధికార ప్రతినిధి )**

» ‘ నోటా ’ అనే ఆప్షన్ ఉన్నప్పుడు ఏకగ్రీవాలకు ఎలా అవకాశమిస్తారు ఎన్నికల కమిషనర్ గారు... ఇది ఓటరు యొక్క ప్రాథమిక హక్కుని హరించడం కాదంటారా ?

» ఏకగ్రీవాలకు ప్రోత్సాహకాల సంగతి తరువాత... ముందు, గత ఏడాది పంచాయతీలకు కేంద్రం నుండి వచ్చిన నిధుల్లో ఎన్ని నిధులు పంచాయతీలకు విడుదల చేసారు, ఇతర పథకాలకు ఎన్ని నిధులు మళ్లించారు అన్నది ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేస్తే బాగుంటుంది.

## కువైట్ లో జనసేన NRI సేవా సమితి (గల్ఫ్ సేన-జనసేన) ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరిన 30 కుటుంబాలు



కువైట్ ( జనస్వరం ) : కువైట్ లో సాల్మియా ప్రాంతంలో కులమతాలకు అతీతంగా జనసేన NRI సేవా సమితి మరియు గల్ఫ్ సేన-జనసేన ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ గారి ఆశయాల కోసం కలసి పనిచేయడానికి పెనగలూరు మండలం పొందలూరు గ్రామం, గుడ్లవారిపల్లి, బెస్తపల్లి, రాజంపేట మండలానికి చెందిన మందరం, నందలూరు మండలం పొత్తపి, ఓబులవారిపల్లి మండలం జి వి పురం, చంద్రగిరి నియోజకవర్గం ఎర్రావారి పాళెం మరియు రాజోలుకు చెందిన పలువురు జనసేన పార్టీలో చేరడం జరిగింది. వీరందరినీ రామచంద్ర నాయక్ గారు కండువాలతో స్వాగతం పలుకుతూ పార్టీలోకి ఆహ్వానం పలకడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయలవైపు కన్నెత్తి చూడలంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు ఆవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించేతత్వం రావాలని అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు. నేటి వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహాభాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పగడాల అంజన్ కుమార్ కంచన శ్రీకాంత్ బాబు, గుంటూరు శంకర్, ప్రేమ్ రాయల్, కొత్తపల్లి శ్రీను, బాల రాయల్, పసుపులేటి రాజేష్, శివయ్య, గంటా రమేష్, చాపల రమణ మొదలగు వారు పాల్గొన్నారు. జనసేన నాయకులు ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన గోవుల ఎల్లయ్య ముదిరాజ్, యనమల శివయ్య, సుబ్బనరసయ్య, గువ్వల పరశురాం, మరియు శంకరకి ధన్యవాదములు తెలియచేసారు. కార్యక్రమంలో కువైట్ లోని జనసైనికులు భారీగా పాల్గొనడం జరిగింది.

## ఎమ్మిగనూరు జనసేన పార్టీలోకి చేరికలు : రేఖా గౌడ్



ఎమ్మిగనూరు ( జనస్వరం ) : జనసేన పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై కర్నూలు నగరంలో ఎమ్మిగనూరు ఇన్చార్జ్ శ్రీమతి రేఖా గౌడ్, జనసేన నాయకులు పవన్ కుమార్ గారి సమక్షంలో దళిత సమైక్య పోరాటం సంఘం నాయకులు నాగరాజు గారు మరియు దళిత సంఘం యువకులు 20 మంది జనసేన పార్టీలో చేరారు. ఆమె మాట్లాడుతూ రాజకీయాల్లో యువత ఆవశ్యకత అవసరమని ముందుకు రాణించేలా కృషిచేయాలని యువతరం నవతరంతోనే మార్పు సాధ్యమని అన్నారు. రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయలవైపు కన్నెత్తి చూడలంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు ఆవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించేతత్వం రావాలని అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు.

## జనసైనికుడు జన్మదిన వేడుక సందర్భంగా అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం




న్యూస్ ( జనస్వరం ) : కువైట్ లో అనునిత్యం జనసేనపార్టీ కోసం కష్టపడుతున్న జనసైనికుడు శ్రీ బోనుపల్లి మణీంద్ర గారి జన్మదిన వేడుకలను హైదరాబాదులోని మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో నా జన్మదిన వేడుకలను అనాధ ఆశ్రమంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను, శ్రీ పవన్‌కళ్యాణ్‌గారి ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ జన్మదిన వేడుకలను మా ఆశ్రమంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సంతోషకరమైన వేడుకలు నలుగురికి పంచాలనే సంకల్పంతో అమ్మ నాన్న పవన్ కళ్యాణ్ మాదేవుడు జనసేన గల్ఫ్ కార్మిక సేవా సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు సురేష్ మరియు సభ్యులు ఆశ్రమ వాసులందరికీ విశేష అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ప్రత్యర్దులకు దీటుగా మున్సిపల్ ఎన్నికలకు బలంగా బరిలోకి దిగుతున్న రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ



తూర్పు గోదావరి ( జనస్వరం ) : రామచంద్రపురం పట్టణములో నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ పోలిశెట్టి చంద్రశేఖర్ గారి ఆధ్వర్యంలో ఈ రోజు 22వ వార్డు జనసేన పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి శ్రీమతి దూడల మహాలక్ష్మి గారి ప్రచారంలో ఇంటి ఇంటికి మన జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాస్ ను, జనసేన పార్టీ అద్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు సిద్దాంతాలను ప్రజలలోకి బలంగా తీసుకుని వెళ్తూ ఇతర పార్టీ లకు ధీటుగా బలమైన పోటీ గా బరిలోకి దిగుతూ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం పరిపాలన పట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరు ఈ అవినీతి పరిపాలన కి ముగింపు పలుకుతూ ప్రత్యామ్నాయంగా రామచంద్రపురం పట్టణము ప్రజలు జనసేన పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని రామచంద్రపురం పట్టణము మున్సిపాలిటీ 22 వ వార్డు జనసేన పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గా దూడల మహాలక్ష్మి గారిని బలపరచడం జరిగింది. కావున మీ అమూల్యమైన ఓటు ముద్రను గాజు గ్లాసు గుర్తుపై వేసి అఖండ మెజారిటీ తో గెలిపించవలసిందిగా రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ పోలిశెట్టి చంద్రశేఖర్ గారు మీడియా పూర్వకంగా తెలియజేయడం జరిగింది.. ఈ ప్రచారం లో పట్టణ 22 వ వార్డు సభ్యులు జనసేన పార్టీ నాయకులు జనసైనికులు పాల్గొనడం జరిగింది..

## బాపట్ల పట్టణంలో డ్రైనేజి వ్యవస్థను బాగు చేయాలని అధికారులకు విన్నవించిన జనసేన నాయకులు



బాపట్ల ( జనస్వరం ) : పట్టణంలో సచివాలయ ప్రతినిధిగ బాధ్యతలు నిర్వహిస్తున్న 23వ వార్డులో గల ఉమ్మారెడ్డి సరోజినీదేవి కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి, వార్డు ప్రజలు అవస్థలు పడుతున్న పరిస్థితి ఉందని జనసేన నాయకులు తోట సాయి కుమార్ గారు అన్నారు. కాలనీలోని డ్రైనేజి వ్యవస్థను శుభ్రపరిచి చాలా కాలం గడిచిన కారణంగా డ్రైనేజీ మీద ఉన్న బండలు చాలా చోట్ల పగిలిపోయి, మురుగునీటి పారుదల ఆగిపోవడం మరియు కాలువ ఇరువైపుల పిచ్చి మొక్కలు బాగా పెరిగిపోయిన విషయం దయచేసి గమనించాలని కోరారు. కావున ఈ వార్డులో నెలకొన్న పరిస్థితులను త్వరితగతిన సంబంధిత ఉన్నత అధికారులకు తెలియజేసి డ్రైనేజీ వ్యవస్థను పునరుద్దరించి సమస్య పరిష్కారం అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజల తరపున 23వ వార్డు జనసేన పార్టీ విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

జన స్వరం
అక్షరమే ఆయుధం ✍
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంత సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl